దివాస్వప్నం:

# స్వర్గసీమ

రచన:
'సంపత్ కుమార్'

(ఇది వాహినీవారి 'స్వర్గసీమ' కాదు, నా స్వప్నవాహినిలోని ఒక తరంగము!)

మంచి సమయము రారా ఇది...
జాగేల చేసేవురా
రారా నను కౌగిట జేర్చగ యిది. ॥మం॥
వెన్నెల కన్నెలు వూయలూప
హాయిగ శయనింతము రారా మనకిది ॥మం॥

అని పాడుతూ డాన్సు చేస్తూంది శ్రీకృష్ణ భగవానులవారి ప్రేమ రాణి! బంగరు జరీటంచులు, నీలం చీరెపై రంగురంగుల డిజైనుల్లో అద్దిన వెండి పువ్వులు ఆ ఎలక్ట్రిక్ దీపాల క్రింద అందాల్ని చింది పోస్తూ... ఆమె చుట్టూ గచ్చు తిన్నెపై రాపాడుతూన్న ఆ పెద్ద గుమ్మటాన్ని......కలతపడి చెలికత్తెలు పైకెత్తి పట్టుకుంటున్నారు.

ఆ మధురగానంతో లయ వేస్తూన్న ఆ చిన్ని వేళ్ళు, పాదాల అందెగులికి పులుకుతూన్న తొడలు, నృత్యంలో వూగుతూన్న ఆ చనవలు, పల్చని పొర చీరెలోనుండి కనబడుతూన్న శరీరంలోని ప్రతి వంపూ... నాలో ఏదో ఆరాటాన్ని పొందేటట్లు చేస్తున్నాయి......

నసీమ్ ప్రేమ పుష్పాల్ని అందించగా వాని నన్నిటినీ ఒక్కసారే శ్రీకృష్ణుని ఫొటోమీద జల్లింది...ఆ పుష్ప లతలలో ఒక్క ముద్దెట్టుకొంది... అప్రయత్నంగా అందర్నీ చూసి సిగ్గు వచ్చి పదివేళ్ళతో ముఖాన్ని కప్పుకొని. 'తాపం తాపం' అంటూ స్నానాల గదిలోకి పరుగెత్తింది...దాంతో... చెలియలు భావివైపు పరుగెత్తారు గూడకట్లని గట్టిగా పైకి కట్టుకొని......

౨

ఫుల్ సూటులో వున్న ఆమె కుమారుడు సైకిల్ మీద వచ్చాడు. బెల్ విని కిటికీలోనుండి చూసింది. ఆ బెల్ తో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా ఆరంభమయింది. ఆ ఆనందంలో...కట్టుకొంటూన్న చీరెను సగంలో వదలి...

"రారా ముద్దు క్రిష్ణా...
గజ్జెలు ఘల్ ఘల్ మన రారా
ముద్దు క్రిష్ణా రారా — ముద్దియరారా—

కాంచనమాలా! ఆ టేబిల్ మీదున్న రత్నాల పళ్లెం తీసుకరా. ఆ — కాదు కాదు — నసీమ్! చా చేసుకరా — ఏదీ సుబ్బలక్ష్మి ఒక ప్రేమగీతం గానంచేయ్!..." అందరికీ ఆర్డర్లు అందినాయి...


అప్రయత్నంగా ఆమెకు కన్నాంబ దుఃఖంవచ్చి, "నాయనా!... నేను విష్ణులోకం వెళ్ళుతున్నాను. ఇప్పుడే పుష్పవల్లి కృష్ణప్రేమ లేఖని అందించి పోయింది. ఈ భవనంలో నీవు, ఈ చెలికత్తెలో— ఈ అందాల ప్రపంచంలో హాయిగా వుండు" అని అంది.

బిడ్డల ముఖం గిరి యేడుపు ముఖంలా తయారయింది.

"హూమీ! నేనూ వస్తాను. స్వర్గలోకం చాలా బాగుంటుందటగా!" అని అన్నాడు బిక్క మొగంతో.

ఆమె నవ్వి, "అమాయకుడా!...చూడు—ఆ కబన్ పార్కు, లాల్ బాగ్ గార్డెన్సూ, ఇంగ్లీషోళ్ల భవనాలూ... మైసూరు పాలెస్ ముంగు నిను

## ప్రవీణుడు



"ఏమోయ్, నీకు ఈ హోటలంటేనే ఇంత అభిమాన మెందుకు?"

"ఈ అయ్యారు మొహంచూస్తే తెలీటంలేదూ? ఏ మాయో, మర్మమో చేసి కాఫీకి రుచి తెప్పి స్తాడు..."

భవనం ఎందుకు పనికి వస్తుంది!—అందుకే పూర్వ కాలంలో శ్రీ కృష్ణ భగవాన్ సత్యా రుక్మిణీలను, ఆ లోకాన్ని వదలి యిక్కడికి వచ్చి, గోపికలతో ప్రేమ సయ్యాటాలాడి, కొలనుల్లో జలక్రీడ లాడి, ఆ ప్రేమ లీలల్లో లీనమై మైమరచేవాడట!...”

ఆమె నేత్రాలు ఆనంద తరంగాలమీద తేలియాడినై...ముద్దు కృష్ణుడు నసీం ముద్దుచేతుల్లో నుండి టీ కప్పు అందుకుంటున్నాడు. అటు చూసి—
“చూడు అందాల నసీమ్‌ను!...నిన్ను...పెద్దవాడవైన తరువాత పెండ్లాడుతుంది—కదూ నసీం?—”

ఆ ఆనంద ముద్రిత నేత్రాలు ప్రశ్నార్థకంగా నిలిచినై. నసీం చిన్ని పెదాలపై చిరునవ్వు లెగిరినై...ఆ సిగ్గులో...టీ కప్పు క్రిందబడి బద్దలైంది. పాపం!...చిన్ని ముఖంలో నీనా చాటుకు పోయింది.

దాసీపై కోపగించుకో బోతూండగా, ఏదో సందేహం కలిగి...“మరీ!...ఇప్పు డెందుకు విష్ణు ప్రేమ విహారాలకి రావడంలేదు?—” అని ప్రశ్నించాడు శంకిత దృష్టితో.

“ఇప్పుడా? ఆకాశం మీదుగా వచ్చాడా విమాన యుద్ధం! సముద్రం మీదుగా వస్తే సబ్‌మెరైన్‌లు అమాంతంగా ముంచేస్తాయి!! ఎట్లానో అదృశ్యమై వస్తే ఇండియా ప్రజల, “అన్నం బాబూ! రేషన్ రేషన్!” అన్న భయంకర శబ్దాలు వినబడతాయని.”

“మరీ...” ఆమె లెక్చర్‌కు అడ్డం వచ్చాడు ఏదో జ్ఞాపకం తగిలి. బుర్ర తడుముకొని “ఆ మధ్యో సారి వచ్చినప్పుడు చూశాను. కాని అదేంటమ్మా? నాన్నెన్న! ఆడవాళ్ళ వేషాలు! — నిజంగా ఆడదే!!...”

అందరూ నవ్వుకున్నారు. నేను లోలోనే ఉక్కిరి బిక్కిరయ్యాను...

“అదో చిన్న కథలే—” అంది తల్లి నవ్వుని ముగిస్తూ.

“ఏమిటా కథ?”—వెంటనే ప్రశ్నించాడు.

“ఆ మధ్యోసారి శ్రీ కృష్ణులవారు, గవర్నమెంటు వద్ద అరువుగైకొని నాగరిక ప్రపంచాన్ని చూడ్డానికి వచ్చారట—”


వాగ్దానమూ - నిర్వహణమూ.

అందరూకూడా ఐశ్వర్యవంతు లయ్యేటట్లు చేస్తామని జపాను వారు వాగ్దానం చేస్తారు.

వారు తెచ్చేది యిచ్చేదిమాత్రం 'హత్య, హింస, దోపిడి, వినాశమున్ను.

గత ఏడు సంవత్సరాలయి పాపం! చైనావారు ఇవే అనుభవిస్తున్నారు.

విజయముద్వారా స్వాతంత్ర్యము

AAA 1022.TG

"ఏమిటీ—? శ్రీ భగవానుడు!......గవర్న మెంటు వద్ద ఆగ్డరు—"

"ఔను...లాల్బాగ్ గార్డెన్సులోని రామ రాజ్యం సీత, పృధ్వీవల్లభ దర్గాకోటే, అరవ మంగమ్మ, శాంతారాం మేనక......ఆ అందాల రాణులు! ఆహాహా!! ఆ తన్మయత్వంలో...ప్రక్క నుండి ఏదో కోకిల గానంలో,

"అదిగో తుమ్మెదా! (కృష్ణుడు కాబోలు!)
ప్రేమ జగమున
యవ్వన పరిమళాలు చిందిపోసే — పూల
రాణులతో (గోపిక లేమో)
క్రీడలు సల్పుతూ..."

అని వినిపించి, తిరిగిచూస్తే నారదులవారు!... సాధువు, జుట్టు, జారిపోతూన్న స్లిప్పర్లూ, ఆ ఉల్లి పొర ఫుల్ హాండ్సు షర్టూ—అందులోనుండి వుబుకుతూన్న వక్షాలు, వాయుతంత్రుల్ని మీటించేస్తూన్న గానం!...శ్రీ వారికి మతి చెడిపోయిన ట్లయింది.

"నారదా! — నిజంగా యిప్పుడెంతో బాగున్నావు. కాని, తంబుర మీటకుండానే మరేవో వాయిద్యాలు నీతో గానం చేస్తున్నాయే?"

నారద పక్కున నవ్వి "బి. సి. మనిషి!... ఇంకా ఎన్నాళ్లు ఆ పల్లె పడచుల్లో? వచ్చే సెయ్యి. ఆహా యీ స్వర్గసీమ"—టన్ టన్ మని బ్యాక్ గ్రౌండ్‌లో తంత్రులు గోలెట్టినాయి 'ఔ నన్నట్లు.'

ఆ విజయనాదాలు విని, తన అనాగరికతకు సిగ్గుపడి, శ్రీవారు బ్రహ్మకు లంచంపెట్టి...శ్రీయై కన్నడ రాజ్యానికి వచ్చారట. నా దగ్గఱకు వస్తే చక్కగా క్రాపింగు చేయించి, సూట్ వేయించి నవకుమారుణ్ణి చేసేదాన్ని!

అందరూ కడుపు పట్టుకొని నవ్వుతున్నారు. నేనూ...తట్టుకోలేక నవ్వాను. చటుక్కున నా వైపు చూసి...చిరునవ్వుతో తలొంచుకుంది.

"మన యింటికి ఎందుకురాలా?—" అని అమాయకంగా ప్రశ్నించాడు.

"........"

చిన్ని గోపాలునికి ఆత్రుత ఎక్కువయింది. ఆమె వదనం సిగ్గుతో నిండిపోయింది. ఆ నల్లని కన్నులు నావైపు దొంగతనంగా, కనురెప్ప లేకల్ని తప్పించుకొని చూస్తున్నాయి...

అప్పుడే నిద్రనుండి మేల్కొన్నట్టు, తిప్పుతూన్న రాట్నాన్ని ఆపి, "ఏమిటమ్మా! స్వర్గ లోకం వెళ్లి వస్తారా?" అని అడిగాడు మా తాత ఏభై లైన్సు వెనక్కి పోయి!

"ఔనండి!—" అంటూ నావైపు చూసింది.

ఆ చూపుల్ని...ఆమె కొరకై కాచుకున్న నానయనాలు కౌగిలించుకున్నాయి. ఏ అమరలోక వీధుల్లోనే తేలియాడినై....సిగ్గుతో తలొంచుకుంది...

కుర్రాడు ఆమె భుజాల్ని వూపుతూ, "ఎందుకమ్మా? — చెప్పమ్మా—అని ప్రశ్నించడం మానలేదు...నావైపోసారి చూసి..."ఎందుకా—? ఈ నవదినాలు!...యువక బృందం! —!!" అంటూ నావైపు చూసి చిలిపినవ్వు నవ్వింది.

కళ్ళజోడు నుదురుమీదికి లాక్కొని మళ్ళా అందుకున్నాడు మా తాత!—

"పాపం!......పిల్లోణ్ణి ఒక్కణ్ణి యిక్కడ వదలి—" (సగంలోనే)

"ఔనండి—మీరున్నారుగా?" అంది నా వైపు చూస్తూ!

మెల్లిగా వచ్చి...నా ప్రక్కన నిలబింది. సిగ్గు నయనాల్లో!......పైటను తొలగించి తురకమ్మాయిల్లా చూస్తున్న ...... సిగ్గు కన్నుల్లోలుండి చిమ్మే తీవ్రతకి...తట్టుకోలేక పోయాను. అనుకోకుండానే నా చేతులు ఆమె భుజాలమీదికి వెళ్లాయి...ఆమే నన్ను తన వేపుకు వంచుకొంటూంది—యింకా!...

నా హృదయాన్ని ముద్దెట్టుకొంటూన్న ఆ గుంద్రని..............నాకూ..... నేను నేనుగా మరచిపోయాను. నా బుగ్గలమీద విడివడ్డ ఆ చిన్ని పెదాల్లోనుండి..."నీలో ఎంతస్సృమవై నరసికత్వం వుంది!—" అంది. నాలో ఏదో ఉద్రేకవాహిని ప్రవహించింది. ఆ ఉద్వృతంలో...నా చేయి ఆమె కుచ్చిళ్ళపై పడింది......మా వస్త్రాల్ని ఎవరో లాక్కు పోతున్నారు!... మెలకువొచ్చి చూసిని గదా. ప్రక్కన కుసుమ!!...."ఇదేం పని?—" అని తీవ్రంగా చూసి...నవ్వింది!!!